బీజేపీది అణిచివేత ధోరణి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసన దీక్ష

కాంగ్రెస్ నాయకుల నిరసన దీక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 22: పార్లమెంట్‌లో జరిగిన దాడిపై ఎంపీలు నిలదీస్తే అణచివేత ధోరణి సరికాదని, బీజేపీ నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుంచి కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ, మోడీ పాలనలో అంబానీ, ఆదానీ సంపద పదింతలు పెరిగిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నదని, మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడు, విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, మోడీ నిరుపేదల ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేస్తామని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట మరిచారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇక్కడ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, బండ శంకర్, కొత్త మోహన్, కటారి చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

గ్రామాల్లో అక్రమ లే అవుట్లు

- అనుమతి తీసుకోకుండా యథేచ్ఛగా ప్లాట్లు

హద్దులను తొలగిస్తున్న ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి

కొడిమ్యాల, డిసెంబర్ 22: మండలంలోని పలు గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా లే అవుట్లు యథేచ్ఛగా వెలుస్తున్నాయి. అప్పారావుపేట గ్రామంలో చెప్యాల ఎక్స్‌రోడ్డు నుంచి దొంగలమర్రి వెళ్లే దారిలో సర్వే నంబర్ 397/ఈలో 15 రోజుల క్రితం లే అవుట్లు ఏర్పాటు చేసి దర్జాగా ప్లాట్లు విక్రయిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎంపీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శ్రావంతి బుధవారం లే అవుట్ వద్దకు వెళ్లి హద్దులను తొలగించారు. నాచుపల్లి గ్రామంలో 216 సర్వే నంబర్‌లో గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా ఏకంగా ప్లాట్లు విక్రయించడంతోపాటు విక్రేతలు నిర్మాణాలు సైతం చేపట్టారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి శేఖర్‌ను వివరణ కోరగా, ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పారు. ఇటీవల నిర్మాణాలు నిలిపివేయాలని ఆదేశాలిచ్చామని చెప్పారు.

పెంబట్ల, పోచంపేటలో బోరు మోటర్లు

పోచంపేటలో బోర్‌వెల్ వేస్తున్న నిర్వాహకులు

సారంగాపూర్, డిసెంబర్ 22: పెంబట్ల, పోచంపేట గ్రామాల్లోని మున్నూరు కాపు సంఘ భవనాల వద్ద శుక్రవారం జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేశ్ సహకారంతో బోర్ మోటర్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల మున్నూరు కాపు సంఘ నాయకులు, సభ్యులు జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురు నాథం మల్లారెడ్డి, సంఘం అధ్యక్షులు, నాయకులు తేలు నరేశ్, తిరుమల శ్రీనివాస్, ఐతె దుబ్బయ్య, అత్తినేని నరేశ్, తేలు రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కోరుట్లపై అవగాహన

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛ కోరుట్లపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 25 వరకు నిర్వహించే క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్‌ను పురస్కరించుకొని ప్రజలకు స్వచ్ఛత సేవలపై పలు సూచనలు చేశారు. అనంతరం కల్లూరు రోడ్డులోని పబ్లిక్ టాయిలెట్ కేర్‌టేకర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ మహేశ్, మెప్మా సీఈవో శివకుమార్, హేమంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలపై..

పెగడపల్లి, డిసెంబర్ 22: ఆరవల్లి, సుద్దపల్లి గ్రామ పంచాయతీల వద్ద శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే సేవలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో మహేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, సర్పంచులు ఉప్పలంచ లక్ష్మణ్, నేరెళ్ల హారిక-గంగాధర్, ఎంపీటీ నీలు మీసాల గంగారెడ్డి, సింగసాని విజయలక్ష్మి-స్వామి, ఉప సర్పంచులు బాబురావు, కోటగిరి గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు అనిత, నదీం హుస్సేన్, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్, డిసెంబర్ 23: రేచపల్లి, లచ్చనాయక్‌తండా, సారంగాపూర్ గ్రామాల్లో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, మండల వైద్యాధికారి రాణిమైత్రి రెడ్డి, ఎంపీవో శశికుమార్, సుపర్‌వైజర్ కిశోర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్ గ్రామాల్లో

మల్లాపూర్, డిసెంబర్ 22: ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఎంపీవో జగదీశ్, సర్పంచులు అలిశెట్టి రవి, పీ దిలీప్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

టీఆర్టీఎఫ్ రాష్ట్ర కమిటీలో మండల నాయకులు

రాయికల్, డిసెంబర్ 22: టీఆర్టీఫ్ రాష్ట్ర కమిటీలో మండల వాసులు చోటు దక్కించుకున్నారు. గురువారం ఎన్నుకున్న కమిటీలో రాయికల్ మండల కేంద్రానికి చెందిన బొల్లె చిన్నయ్య, ముక్కెర శేఖర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా వీరిని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేశ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎలిగేటి రాజకిశోర్, పీవీ రాం, కార్యవర్గ సభ్యులు అభినందించారు.

గంగామాత ఆలయ వార్షికోత్సవం

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని గంగామాత ఆలయ వార్షికోత్సవాన్ని గంగపుత్ర సంఘం సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లతో పట్టణ పురవీధుల గుండా మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లారు. గంగమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రైతుబంధు డబ్బులు విడుదల చేయాలి

రాయికల్, డిసెంబర్ 22: యాసంగి సాగు ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వం రైతుబంధు నిధులు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రాయికల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి రైతులతో కలిసి శుక్రవారం తహసీల్దార్ ఎండీ ఖయ్యూంకు వినతిపత్రం సమర్పించారు. రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తే యాసంగి పంటల పనులు ప్రారంభమైనందున రైతులకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, నీలి తిరుపతి, తురగ మల్లారెడ్డి, ముత్యం రాజు, నీలి గంగన్న, షేక్ హుస్సేన్, బ్రహ్మతేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముక్కోటి ఏకాదశి

ముస్తాబైన నర్సన్న ఆలయం

విద్యుత్ దీపాల వెలుగుల్లో ధర్మపురి ఆలయం

వేదక వద్ద ఏర్పాట్లు

ధర్మపురి/సారంగాపూర్/ పెగడపల్లి, డిసెంబర్ 22: ధర్మపురి శ్రీలక్ష్మీనర్సింహ స్వామివారి దేవస్థానం ముక్కోటి వేడుకలకు ముస్తాబైంది. శనివారం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో ప్రత్యేక వసతులు ఏర్పాటు చేశారు. అనుబంధ ఆలయాల రాజగోపురాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం వేకువజాము 5 గంటలకు వైకుంఠ ద్వారం తెరచి దర్శన పూజ నిర్వహించనున్నారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం వేడుకలకు ముస్తాబైంది. పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, పోచయ్య తెలిపారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాం.. శిక్షణకు పంపండి

విప్ అడ్లూరికి వినతి పత్రం అందజేస్తున్న యువకులు

ధర్మపురి, డిసెంబర్ 22 : కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్థులను శిక్షణకు పంపాలని కోరుతూ ఉద్యోగం సాధించిన అభ్యర్థులు శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ధర్మపురిలో వినతి పత్రం అందజేశారు. 2022 మార్చిలో కానిస్టేబుల్ ఉద్యోగం కోసం నోటిఫికేషన్ విడుదల కాగా..2023 అక్టోబర్‌లో తుది ఫలితాలు వెల్లడయ్యాయని, జీవో 46ని అనుసంధానం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేశారని, ఎంతో మంది గ్రామీణ యువకులు కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎంపికైన అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని, జీవో 46ను కొనసాగిస్తూ ఉద్యోగం సాధించిన అభ్యర్థులను శిక్షణకు పంపాలని వినతి పత్రంలో కోరారు.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పై ఆటో డ్రైవర్ల ధర్నా

అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డుపై ధర్నా, రాస్తారోకో చేస్తున్న ఆటో యూనియన్ కార్మికులు

వెల్గటూర్, డిసెంబర్ 22: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మండలాధ్యక్షుడు జూపాక కుమార్ మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకంతో తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వెంటనే ఆ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూపాక కుమార్, నాయకులు కూచనపల్లి రవీందర్, కొత్త హరీశ్, బాలసాని రవి, నక్క మల్లేశ్, శ్రీనివాస్, నారాయణ, లింగయ్య, రత్నం, వేల్పుల గంగారాం, మల్లేశం, మూగల భాను, తరాల్ల తిరుపతి, పిట్టల సంతోష్, లెక్కల శ్రీనివాస్, చిలువేరి తిరుపతి, శేఖర్, కొప్పుల లచ్చయ్య, దేవేందర్, గజెల్లి శ్రీనివాస్, నర్సయ్య, రాజమౌళి ఉన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

రైతు సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్

కోరుట్ల, డిసెంబర్ 22: తూకంలో తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడి చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్ యజమానులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహబూబ్ అలీ విజ్ఞాన కేంద్రం సంగెం రోడ్డు, పూలె అంబేద్కర్‌నగర్‌లో ఆ సంఘం ముఖ్య బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగిత్యాల జిల్లా రైస్ మిల్లుల్లో రెండో స్థానంలో ఉందన్నారు. జిల్లాలో కొంత మంది రైస్ మిల్ యజమానులు, అధికారులు రైతుల నుంచి తూకంలో తరుగు పేరుతో 5 నుంచి 8 కిలోల వరకు నిలువ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇటీవల కోరుట్లలో రైస్ మిల్లులపై సివిల్ సప్లయ్ అధికారులు దాడులు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి కొండన్న, జిల్లా నాయకులు నర్సయ్య, అశోక్, లొడ్యాహరిదాస్, మహమ్మద్ అలీ, రాజు పాల్గొన్నారు.

కంజు పిట్టల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు

కోరుట్ల : పక్షుల పెంపకం ఆవశ్యకత కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల డీన్, అధ్యాపకులు

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని పీవీ నర్సింహారావు పశు వైద్య కళాశాలలో శుక్రవారం జాతీయ మాంస పరిశోధనా సంస్థ హైదరాబాద్ సహకారంతో కోళ్ల శాస్త్ర విభాగం శాస్త్రవేత్తలతో రైతులకు కంజు, క్వాయల్ పక్షుల పెంపకం, గ్రామీణ రైతులకు స్వయం ఉపాధి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బసవారెడ్డి పక్షుల పెంపకం ద్వారా ఆర్థిక పరిపుష్టి, పెంపకంలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను రైతులకు వివరించారు. కోయిల్ పక్షుల పెంపకం ఆవశ్యకత, శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశాన్ని డీఆర్డీఏ నరేశ్ రైతులకు వివరించారు. శ్రీనిధి ద్వారా లోన్లు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ మాధవరావు, కోళ్ల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దైద కృష్ణ, అధ్యాపకులు డాక్టర్ రాంబాబు, డాక్టర్ పరశురాములు, డాక్టర్ శిరీష, డాక్టర్ రవికాంత్, డాక్టర్ అనిత, కోరుట్ల మండలంలోని ఐలాపూర్, పైడిమడుగు, యూసఫ్ నగర్ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

జాతీయ గణిత దినోత్సవం

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. మ్యాథ్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

మేడిపల్లిలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో 1929 సంవత్సరం ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

జగిత్యాల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్‌లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా విద్యుత్ శాఖ ఏడీ చంద్రకాంత్ రావు, ఏఈ అశోక్, పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని మానస ఎక్స్‌లెన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రజితారావు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగిత్యాల, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, ప్రిన్సిపాల్ జీ ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు మహేశ్, నాగరాజు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, టీ స్వరూపారాణి, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏ జ్యోతిలక్ష్మి, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి ఎం సత్యప్రకాశ్, మానస, సత్యం పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, డిసెంబర్ 22: బైపాస్‌రోడ్‌లోని తపోవన్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపాల్ శ్వేత, గణిత ఉపాధ్యాయులు సుధాకర్, స్వర్ణ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, డిసెంబర్ 23: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలీమొద్దీన్, గణిత ఉపాధ్యాయులు మహేశ్, నరేందర్, సాయి చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మపురి, డిసెంబర్ 22: దోనూర్ ఎంపీపీఎస్‌లో, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, దోనూర్ ఎంపీపీఎస్ హెచ్ఎం కాశెట్టి రమేశ్, ఉపాధ్యాయులు కన్నంనాయుడు, నవీన్‌కుమార్ తదితరులున్నారు.

రాయికల్, డిసెంబర్ 22: పట్టణంలోని ప్రగతి హైస్కూల్, భూపతిపూర్ ఉన్నత పాఠశాల, ఇటిక్యాల మోడల్ స్కూల్‌లో గణిత దినోత్సవం నిర్వహించారు. భూపతిపూర్ పాఠశాలలోని ఏర్పాటు చేసిన గణిత వైజ్ఞానిక మేళా ఆకట్టుకున్నది.

గణిత బోధకులకు సన్మానం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 22: జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కళాశాలలో రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత బోధకులను టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో నేతాజీ కాలేజీ కరస్పాండెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ గంగాధర్, టీబీసీ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడిపల్లి, డిసెంబర్ 22: మేడిపల్లి, భీమారం మండలాల్లోని జడ్పీ, ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. తెలంగాణ మోడల్‌స్కూల్‌లో వి ద్యార్థులు 1729 సంవత్సరం ఆకారంలో కూర్చున్నారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కథలాపూర్, డిసెంబర్ 22: మండలంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలలు, మాస్టోపాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్, డిసెంబర్ 22: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, డిసెంబర్ 22: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రం ఉపన్యాసకులు హాసని, చంద్రశేఖర్ దంపతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపన్యాసకులు రాజేందర్, గట్టయ్య, అంజయ్య, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మ్యాథ్స్ డేను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు, పాల్గొన్నారు.

వెల్గటూర్, డిసెంబర్ 22: ఎండపల్లి మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం చందూరి రాజిరెడ్డి, సర్పంచ్ పొన్నం స్వరూప-తిరుపతి, ఉపాధ్యాయులు రాంచంద్రం, ఎస్ రమాదేవి, శ్రీలత, కృష్ణారెడ్డి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ శిరీష పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

రాయికల్, డిసెంబర్ 22: కిష్టంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆడెపు హరికృష్ణకు ఇటీవల శస్త్ర చికిత్స కాగా ఆయనను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వెంట ఏఎంసీ చైర్మన్ రాణిసాయి కుమార్ ఉన్నారు.

అయ్యప్ప జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయంలో జరిగే అయ్యప్ప జాతర మంగళ ఆహ్వాన పత్రిక పోస్టర్‌ను ఆలయ అడ్‌హక్ కమిటీ సభ్యులు శుక్రవారం ఆవిష్కరించారు. శబరిమలలో జరిగే మండల పూజ మహోత్సవంలో భాగంగా 27వ తేదీన అయ్యప్ప ఆలయంలో వేడుకలు, జాతర ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అడ్‌హక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల సాయిబాబా దేవాలయంలో యజ్ఞం నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా దత్త జయంతి వేడుకలు

కోరుట్ల, డిసెంబర్ 22: పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో శుక్రవారం దత్త జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేద పండితుల వైదిక నిర్వహణలో విశేష పూజలు, అభిషేకం చేశారు. 108 మంది మహిళలతో పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 22: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎంపీగా పొన్నం ప్రభాకర్ విశేష కృషి చేశారని, పొన్నం ప్రభాకర్ వ్యక్తిగతంగా తన కుటుంబానికి చాలా సన్నిహితులని, మంత్రిగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపానని సంజయ్ చెప్పారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మెట్‌పల్లి, డిసెంబర్ 22 : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శనివారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 6వ వార్డును సందర్శిస్తారు. అనంతరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరవుతారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్స్‌లో సాయంత్రం జరిగే క్రిస్మస్ పండుగ సందర్భంగా గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వర్గాలు శుక్రవారం సాయంత్రం తెలిపాయి.

ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి రూరల్, డిసెంబర్ 22: రాయపట్నం గోదావరి ఒడ్డున నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని శుక్రవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రానున్న యాసంగి సాగుకు ఇబ్బందులు కాకుండా సరిపడా నీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ నీటిపారుదల శాఖ డీఈ నారాయణరె